# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం. 4906)

**తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్**

డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500027.

సర్క్యులర్ నెం.సర్క్యులర్ నెం. 17 తేది. 10-01-2019

## నూతన సంవత్సర , సంక్రాంతి మరియు రిపబ్లిక్‌డే శుభాకాంక్షలతో ...

కామ్రేడ్,

కా॥ ఓమ్ ప్రకాశ్ గుప్తా గారు మరణించి 06-01-2019 నాటికి 6 సం॥లు పూర్తి అయ్యింది. ఆ మహానాయకుని మనము మరువలేము. పి & టి చరిత్రలో వారి ఆలోచనా విధానం ఎన్నినోళ్ళ పొగిడినా తక్కువే. వారి ఆలోచన శక్తి, మేధాసంపత్తి మరియు ముందుచూపు ఎవరితోనూ పోల్చలేము. రాబోయే 10 సం॥లలో జరిగే దానిని ముందుగా చెప్పే మహనీయుడు.

కా॥ గుప్తా గారు తేది. 08-04-1922న హర్యానా రాష్ట్రంలోని కర్నాల్‌లో జన్మించారు. వారి తండ్రి పేరు శ్రీ రాంలాల్ గారు మరియు తల్లి గారు శ్రీమతి సోనా దేవి. వారిది పెద్ద కుటుంబం. కా॥ గుప్తా గారికి ఇరువురు తోబట్టువులు మరియు ఐదుగురు అన్నాతమ్ముళ్ళు ఉన్నారు. మొదట వీరు కర్నాల్‌లో చదివి తరువాత ముల్తాన్, లాహోర్‌లో విద్యాభ్యసించారు. కా॥ డాంగే మరియు కా॥ దాదా ఘోష్ గార్ల సలహా మేరకు ట్రేడ్ యూనియన్ మూమెంట్‌లో ప్రవేశించారు. అప్పుడు వారి వయస్సు 24 సం॥లు మాత్రమే.

కా॥ సుర్జీత్ సింగ్ గారి పిలుపుతో జలియన్ వాలా బాగ్‌లో ఖైదీల పాఠశాలలో టీచరుగా చేరి ఆ పాఠశాల నడుపుటకు చందాలు కూడా వసూలు చేసి ఇచ్చారు. దాని తర్వాత కాలేజీలో చేరి మాస్టర్ డిగ్రీని పొందుటకు ప్రయత్నించారు.

1949లో జరిగిన సమ్మెలో వీరిని అరెస్టు చేసి, 14 నెలలు జైల్లో పెట్టారు. అచ్చట వారికి కా॥ జనక్ గారితో పరిచయం ఏర్పడింది. ఆవిడగారు కూడా స్ట్రైక్‌లో పాల్గొన్నారనే నెపంతో అరెస్టు చేసి జైల్లో పెట్టారు. ఆమె అప్పుడు ఢిల్లీలో మన యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి పదవిలో వున్నారు. ఆ పరిచయమే వారి వివాహానికి దారి తీసింది.

ఎన్.ఎఫ్.పి.టి.ఇ. 24-11-1954లో ఏర్పడింది. దానికి కా॥ గుప్తా గారు బెంగుళూరులో జరిగిన ఫెడరల్ కౌన్సిల్ (1978) లో మొదటి సారిగా సెక్రటరీ జనరల్‌గా ఎన్నికైనారు. ఆ తరువాత వారు వరుసగా కొచ్చిన్‌లో (1980) మరియు బొంబాయి(1983) లో జరిగిన ఫెడర్‌ల కౌన్సిల్‌లో సెక్రటరీ జనరల్‌గా ఎన్నికైనారు. 1986లో ఎన్.ఎఫ్.పి.టి.ఇ., ఎన్.ఎఫ్.టి.ఇ., ఎన్.ఎఫ్.పి.ఇ.లుగా విడిపోయినవి. ఆ సందర్భంలో కా॥ ఓ.పి.జి. గారు ఎన్.ఎఫ్.టి.ఇ. మరియు ఆర్.ఎం.ఎస్. యూనియన్లకు సెక్రటరీ జనరల్‌గా ఎన్నికైనారు.

కా॥ ఓ.పి. గుప్తాగారి కృషి ఫలితంగా లక్షకు పైగా క్యాజ్యువల్ మజ్దూర్‌లు రెగ్యులర్ అయ్యారు. 2, 3 గంటలు పనిచేసే ఆయాలు కూడా రెగ్యులర్ అయ్యారు. వేలాది సంఖ్యలో ఉన్న ఆర్.టి.పి.లను కూడా రెగ్యులర్ చేయించుటలో వారు చేసిన సేవ మరువరానిది. ప్రపంచంలో ఏ కార్మిక నాయకుడు సాధించనిది వారు సాధించారు అదే పరీక్ష లేకుండా ప్రమోషన్లు పొందుట (ఓ.టి.బి.పి., బి.సి.ఆర్., గ్రేడ్-4)లు. తేది. 01-10-2000న డి.ఒ.టి. నుండి బి.ఎస్.ఎన్.ఎల్. ఏర్పడిన తరువాత కా॥ గుప్తా గారు కార్మికులకు జాబ్ సెక్యూరిటీ ప్రభుత్వ పెన్షన్‌ను సాధించారు. దేశంలో ఉన్న పి.ఎస్.యు.లలో గవర్నమెంట్ పెన్షన్ లేదు. కానీ బి.ఎస్.ఎన్.ఎల్.లో అబ్జర్బ్ అయిన వారికి ప్రభుత్వ పెన్షన్ ఉన్నది. ఇది కన్సాలిడేటెడ్ ఫండ్ నుండి వస్తుంది. ఇది చిన్న విషయం కాదు. కార్పోరేషన్‌ను ఎవ్వరూ ఆహ్వానించ లేదు. ఇది నగ్నసత్యం. ఇప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వమే అప్పుడు కేంద్రంలో కూడా అధికారంలో ఉన్నది. వీరే దానికి భీజం నాటారు. ఈ పరిణామములతో కార్మికులకు అన్యాయం జరుగకూడదని కా॥ గుప్తాగారు ఎఫ్.ఎన్.టి.ఓ., బి.ఎం.ఎస్.లతో కలిసి పోరాటం చేశారు. అది అందరికీ తెలుసు.

కా॥ గుప్తాగారు సమ్మెలకు ఎప్పుడూ బయపడలేదు. ఎవ్వరితోనూ రాజీపడలేదు. కార్మికుల హక్కులను కాపాడుట వారి ప్రథమ కర్తవ్యం. కా॥ గుప్తాగారు ఇలా అనేవారు! "సమ్మె నోటీసు ఇవ్వడం చాలా సులభం, కానీ సమ్మెలోనికి వెళ్ళిన తరువాత ఎవ్వరికీ హాని కలుగకుండా ఫలితాలు సాధించడమే గొప్ప" వారు చర్చలకు విలువనిచ్చారు. వారి ఓర్పు, సహనమును వెలకట్టలేము. మనము వారి చూపించిన దారిలో వెళ్ళి కార్మిక హక్కులను నిలబెట్టుకుంటూ సంస్థను కాపాడినప్పుడే వారికి సరియైన నివాళులు అర్పించిన వారము అవుతాము. కా॥ గుప్తా అమర్ రహే॥

2. మూడవ పి.ఆర్.సి. / వేజ్ రివిజన్ పై పరిష్కృతి

తేది. 03-12-2018 నుండి జరగవలసిన సమ్మెను ఎందుకు వాయిదా వేశామో 16 వ సర్క్యులర్‌లో తెలియజేశాము. దాని తర్వాత పరిణామాలు అంత అనుకూలంగా లేవు. ఈ విషయాన్ని జాగ్రత్తగా ఆలోచించవలసిన అవసరం ఉన్నది. బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ ఒక వైపు 15% ఫిట్‌మెంట్‌తో పి.ఆర్.సి. / వేజ్ రివిజన్ ఇస్తామని చెబుతూ, మరొకవైపు డాట్ నుండి తేది. 06-11-2018న వచ్చిన ఉత్తరానికి జవాబు తేది. 26-11-2018న వ్రాసింది. దానిలో బి.ఎస్.ఎన్.ఎల్. కార్మికుల రిటైర్‌మెంట్ ఏజ్ 58 సం॥లు చేస్తే బాగుంటుందనే అభిప్రాయాన్ని సూచనా ప్రాయంగా చెప్పినట్టుగా తెలిసింది. దీన్ని చాలా గోప్యంగా ఉంచారు. ఇది తెలిసిన తర్వాత ఎ.యు.ఎ.బి నాయకులు తమతో మాట వరుసకు కూడా ఎప్పుడు చర్చించలేదని చెపుతూ దీనిని వ్యతిరేకిస్తూ, సి.ఎం.డి/ డి.ఒ.టి. మరియు గౌ॥ మంత్రి గారికి తమ నిరసనను తెలియజేశారు. పై విషయం మనకు తేది. 19-12-2018న డి.ఒ.టి. గారు సి.ఎం.డి. బి.ఎస్.ఎన్.ఎల్.కు వ్రాసిన ఉత్తరము ద్వారా తెలిసింది. మరియు రిటైర్‌మెంట్ ఏజ్ 60 నుండి 58 సం॥లకు చేయాలనుకుంటే దానికి సంబంధించిన పూర్తి వివరాలతో తమకు తెలియజేయాలని డి.ఒ.టి. తెలియచేసింది. మరి ఇంకొక విషయం కూడా డి.ఒ.టి. బి.ఎస్.ఎన్.ఎల్.కు తెలియజేసింది. అది ఏమనగా, బి.ఎస్.ఎన్.ఎల్. కంపెనీ ఇపుడు రూ 7992 కోట్ల నష్టములో ఉన్నది. మరియు వేజ్ రివిజన్ చేస్తే సంవత్సరానికి రూ. 2980 కోట్లు ఖర్చు కాగలదు. మరి దీన్ని ఎలా భరిస్తారు అని చెబుతూ సరియైన వివరాలు ఇవ్వాలని కూడా తేది. 19-12-2018 నాటి ఉత్తరం ద్వారా సి.ఎం.డి.ని కోరింది.

తేది. 24-02-2018 తేది. 02-11-2018, తేది. 02-12-2018 మరియు తేది. 03-12-2018 లలో ఎ.యు.ఎ.బి. నాయకులు సి.ఎం.డి/డి.ఒ.టి. మరియు గౌ॥మంత్రిగారితో చర్చలు జరిపినపుడు ఈ సమస్య ప్రస్తావనకు రాలేదు మరియు దీన్ని ఇపుడు బయట పెట్టుటలో అర్థం మనం గ్రహించాలి.

మన ఎ.యు.ఎ..బి. నాయకులు 58 సం॥ల ప్రతిపాదనను ఖండిస్తూ అధికారులకు మరియు మంత్రి గారికి తమ తీవ్ర వ్యతిరేకతను తెలియజేశారు.

బి.ఎస్.ఎన్.ఎల్.లో రెవెన్యూ 2018-19 (30-09-2016 ) నాటికి రూ. 11115 కోట్లు, ఖర్చులు ఇదే కాలానికి 15059 కోట్లుగా ఉన్నదని తెలిసింది. దానికి కార్మికులు బాధ్యులు కారు. ప్రభుత్వ విధానాలు మాత్రమే.

4జి స్పెక్ట్రమ్ పెన్షన్ కంట్రిబ్యూషన్ ఆన్ యాక్చువల్ బేసిక్ మీద నిర్ణయం చేసి బి.ఎస్.ఎన్.ఎల్.కు సహాయం చేస్తానని తేది. 03-12-2018న గౌ॥ మంత్రి గారు చెప్పినది వక్ర భాష్యంగా మారింది.

తేది. 03-12-2018 న గౌ॥ మంత్రిగారితో చర్చల సందర్భముగా అడిషనల్ సెక్రటరీ/డాట్ గారి అధ్యక్షతన ఒక కమిటీ వేసి ఎప్పటికప్పుడు చర్చిస్తామని చెప్పినా దానిని కాదని జాయింట్ సెక్రటరీ (ఎ) / డాట్ గారి అధ్యక్షతన ఒక కమిటీ వేశారు. దానిలో అడ్వైజర్ (ఎఫ్/ డాట్), డి.డి.జి(ఎస్టాబ్లిష్‌మెం/డాట్, డైరెక్టర్ (హెచ్.ఆర్.) బి.ఎస్.ఎన్.ఎల్. మరియు ఎ.యు.ఎ.బి. నుండి ఒక సభ్యున్ని కమిటీలో మెంబరుగా యుంటారని తెలిపారు. దీనిని కూడా ఎ.యు.ఎ.బి. నాయకులు త్రోసిపుచ్చి కనీసం కమిటీలో ఎ.యు.ఎ.బి. తరఫున నలుగురు జనరల్ సెక్రటరీలను సభ్యులుగా చేర్చాలని కోరారు. కామ్రేడ్ ఒక విషయం మాత్రం వాస్తవము. బి.ఎస్.ఎన్.ఎల్.లో పనిచేసే యూనియన్లు /అసోసియేషన్లు కలిసి కట్టుగా పోరాడాలనే దృఢ్ఢదంతో ఉన్నారు. కావున రిటైర్‌మెంట్ ఏజ్ గురించి బెంగ అనవసరము.

థర్డ్ పి.ఆర్.సి. /వేజ్ రివిజన్ తప్పక వస్తుంది. దానికి కొంత ఓపిక అవసరం. ఆందోళనలకు గురి కావద్దని విజ్ఞప్తి. ఆచరణకు సాధ్యం కాని మెసేజ్‌ల గురించి విచారించవద్దని మరో సారి మనవి చేస్తున్నాము.

తేది. 08-01-2019న ఆర్.ఎల్.సి. న్యూఢిల్లీతో ఎ.యు.ఎ.బి. నాయకులు మరియు మేనేజ్‌మెంట్ హాజరై మన స్ట్రైక్ డిమాండ్లపై చర్చలు జరిపినారు. అది లాంచనము మాత్రమే.

ప్రస్తుత పరిస్థితులలో కంపెనీ ఆర్థిక పరిస్థితి కొంత ఆందోళన కరంగా ఉన్నది వాస్తవం. దానికి ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు, ట్రాయిలు మాత్రమే పూర్తిగా బాధ్యత వహించాలి. ప్రైవేట్ ఆపరేటర్లకు సదుపాయాలు కల్పిస్తూ బి.ఎస్.ఎన్.ఎల్. కంపెనీని నడవకుండా చేద్దామనే ఆలోచన సరియైనది కాదు అని తెలియజేస్తున్నాము. ఈ కంపెనీని ఏర్పర్చిన ఈ ప్రభుత్వం నామ మాత్రంగా కూడా సహాయం అందించడం లేదు. కనీసం తాత్కాలికంగా బ్యాంక్ లోన్లు తీసుకుందామనుకుంటే, దానికి కూడా సహకరించుట లేదు. ఇది చాలా విచారకరం. బి.ఎస్.ఎన్.ఎల్.లో పనిచేస్తున్న ఎగ్జిక్యూటీలు, నాన్ ఎగ్జిక్యూటీలు రాత్రింబవళ్ళు పనిచేస్తూ గట్టి పోటీని ఎదుర్కొంటూ వినియోగదారులకు సేవలందించుటలో తమ వంతు కృషి చేస్తున్నారని తెలియజేస్తున్నాను. వారందరికీ విప్లవాభివందనలు.

**నోట్ - (పై విషయాలు ఈ సర్కులర్ విడుదల చేసే నాటి పరిస్థితి అని గుర్తించాలి)**

3. ఎట్టకేలకు వరంగల్ జిల్లాలోని ట్రాన్స్‌ఫర్ల సమస్య ఒక కొలిక్కి వచ్చింది. అది పరిష్కారం కావడానికి 7 నెలలు పట్టింది. ఇది చాలా బాధకల్గించింది. అధికారులు ఎవరైనా ట్రాన్స్‌ఫర్ల విషయంలో రూల్స్‌కు విరుద్ధంగా నిర్ణయం చేస్తూ, పక్షపాత వైఖరి వహించుట సహించరానిది. ఏది ఏమైనా సమస్య పరిష్కరించుటకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు. భవిష్యత్తులో అంటే 2019 లో జరుగు ట్రాన్స్‌ఫర్లు నిస్పక్షపాతంగా జరుగుతాయని ఆశిద్దాం.

4. 14వ హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశములు తేది. 29-12-2018న కా॥ ఎం. విఠల్ గారి అధ్యక్షతన జిల్లా యూనియన్ ఆవరణలో జరిగింది. ఈ సమావేశానికి సుమారుగా 60 మందికి పైగా సభ్యులు హాజరైనారు. కా॥ టి. నరేందర్ సర్కిల్ అధ్యక్షులు కా॥ ఎన్.కె. జైన్ సర్కిల్ ఉపాధ్యక్షులు, కా॥ సాధిక్ మియా సర్కిల్ ఉపాధ్యక్షులు, కా॥ పి. పరంజ్యోతి సర్కిల్ కోశాధికారి, కా॥ ఎన్. వెంకటేశ్వర్లు ఎ.సి.ఎస్. మరియు కా॥ కృష్ణ, ఎ.సి.ఎస్. గార్లు హాజరై ప్రసంగించారు. కా॥ వి.కె. ముత్తూ జిల్లా కార్యదర్శి ముందుగా జిల్లాలోని సమస్యలు మరియు నిర్మాణ సమస్యలపై వివరణ ఇచ్చినారు. ఇదే సందర్భములో జిల్లా యూనియన్ శ్రీ ఎన్. సత్యానందం పి.జి.ఎం. (సి.ఎం) వారి పదవీ విరమణ సందర్భముగా ఘనంగా సన్మానించారు. మరియు వారి చేతుల మీదుగా 2019 సం॥నికి సంబంధించిన టేబుల్ క్యాలెండర్‌ను ఆవిష్కరింపజేసినారు. అదే విధంగా శ్రీ టి. రాజబాబు జె.ఇ. ఎం.డి.ఎఫ్. ఆదర్శనగర్ వారిని కూడా జిల్లా యూనియన్ శాలువ, బొకేతో సత్కరించారు. వీరు తేది. 30-11-2018న పదవీ విరమణ పొందియున్నారు. కా॥ టి. నరేందర్ గారు థర్డ్ పి.ఆర్.సి.పై ఎ.యు.ఎ.బి. నాయకులు చేస్తున్న ప్రయత్నాలు మరియు ఇతర సమస్యలను వివరించారు. సభ్యుల సమస్యలపై కా॥ వి.కె. ముత్తూగారు వివరణ ఇచ్చారు. కా॥ లక్ష్మయ్య గారి వందన సమర్పణతో సమావేశం ముగిసినది.

5. మహబూబ్‌నగర్ జిల్లా కో-ఆపరేటివ్ ఎన్నికలు తేది. 29-12-2018న జరిగినవి. ముఖ్యంగా ఎన్.ఎఫ్.టి. జిల్లా కార్యదర్శి కా॥ అంజనేయులు అధ్యక్షులు డా॥ కె. రాజరత్నం గార్లు మరియు జిల్లాలోని కార్యకర్తలు చేసిన కృషి ఫలితమే 9 మంది డైరెక్టర్లు నుంచి మెజార్టీతో గెలుపొందారు. అంటే వారి నాయకత్వము పై అంత నమ్మకము మరియు సొసైటీ కూడా హుందాగా నడుస్తున్నది అనటానికి తార్కాణం. వీరు ఎఫ్.ఎన్.టి.ఓ. నుండి కూడా ఒక డైరెక్టరును నిలబెట్టి గెలిపించారు. ఇది ఐక్యమత్యానికి నిదర్శనం. తెలంగాణ సర్కిల్ యూనియన్ జిల్లా నాయకత్వానికి, డైరెక్టర్లకు, మరియు సహకరించిన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నది.

6. 2019 సం॥కి టేబుల్ క్యాలెండర్‌లు అన్ని జిల్లాలకు పంపించినాము. బి.ఎస్.ఎన్.ఎల్. ఆర్థిక పరిస్థితి వల్ల సర్కిల్ మేనేజ్‌మెంట్ డైరీలు ఈ సంవత్సరానికి ప్రింట్ చేయుట ఆపుచేయాలని అప్పీల్ చేసింది. దైనిపై మన నిర్ణయం చెప్పాల్సి వుంది.

7. 3.2% ఐ.డి.ఎ. తేది. 01-01-2019 నుండి పెరిగింది అంటే మొత్తం 135.6 + 3.2- 138.8% తేది. 01-01-2019 నుండి వస్తుంది.

8. తేది. 28-1-2018 న జరిగిన జె.ఇ. (టి.టి.ఎ) పరీభ రిజల్ట్స్ తేది. 20-4-2018, 14-6-2018 మరియు 03-10-2018 న వచ్చినవి. అందులో కొందరి హెచ్.ఆర్.ఎం.ఎస్.లు, క్యాటగిరీ పేరు, పుట్టిన తేది, అర్హత లో తప్పులు దొర్లినచో సర్కిల్ అధికారులు సరిచేసుకోవచ్చునని కార్పోరేట్ ఆఫీస్ తెలియజేసింది. లేటర్ నెం. 7-2/2018-ఆర్.ఇ.సి.టి.టి. తేది. 21-12-2018.

9. 50% జె.ఇ. (టి.టి.ఎ) పరీక్ష జరుపుటకు నోటిఫికేషన్ కార్పోరేట్ ఆఫీస్ విడుదల చేసింది. దాని ప్రకారము పరీక్షకు వెళ్ళే అభ్యర్థులు తేది. 07-02-2019 నుండి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. దానికి చివరి తేది. 07-03-2019. పరీక్ష జరుగు తేది. 07-04-2019 ఈ పరీక్ష రిక్రూట్‌మెంట్ ఇయర్ 2017 కు సంబంధించినది గమనించగలరు.

చివరిగా దేశం మొత్తంలో తేది. 08-01-2019 మరియు 09-01-2019న సార్వత్రిక సమ్మె జరిగింది. ఇది ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరుగుచున్న సమ్మె. దీనిలో పాల్గొన్న మరియు మద్ధత్తు తెలుపుచున్న కార్మికులందరికీ విప్లవాభివందనములు తెలియజేస్తున్నాము.

*ఉద్యమాభివందనములతో...*

(ఎ.రాజమౌళి)
సర్కిల్ కార్యదర్శి,